క్లుప్తంగా

శ్రావణ పూజలకు ముస్తాబు

నవాబుపేట: శ్రావణ మాసం ప్రారంభం కానున్న తరుణంలో మండలంలో ప్రసిద్ధి చెందిన లోకిరేవు వీరభద్రస్వామి ఆలయం వేడుకలకు ముస్తాబైంది. నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయానికి తెలంగాణతో పాటు ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని అన్ని ఏర్పాట్లు చేసినట్లు పూజారి లింగయ్య స్వామి తెలిపారు.

పరుశవేదీశ్వర ఆలయంలో పల్లకీసేవ



జడ్చర్ల టౌన్: మాసశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని మీనాంబరం పరుసవేదీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణం, రాత్రి అఖండ భజన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోపాల్, భక్తులు ప్రశాంత్, భాస్కర్‌రెడ్డి, సరిత, పాల్గొన్నారు.

రక్తదానం

హన్వాడ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగినోనిపల్లి గ్రామంలో మంగళవారం యువకులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శేరికృష్ణ, శంకరి కేశవులు, కంటం రాజు, పాల్గొండ రాజు, బీమేష్, జాకారం రాజు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా కృష్ణ

చిన్నచింతకుంట: మండల తహసీల్దార్‌గా సి కృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన సువర్ణరాజు నారాయణపేట జిల్లా మక్తల్‌కు బదిలీపై వెళ్లారు.

గ్రంథాలయం ప్రారంభం

మహమ్మదాబాద్: యువత, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గాధిర్యాల్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం పంచాయతీ కార్యాలయంలో మినీ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యదర్శి హాజీ, ఎంపీటీసీ రాములమ్మ, డిప్యూటీ సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యతతో డ్రైయినేజీ నిర్మాణం చేపట్టాలి

కోయిల్‌కొండ: నాణ్యతతో డ్రైయినేజీ నిర్మాణాన్ని చేపట్టాలని ఎంపీపీ శశికళ అన్నారు. మంగళవారం రాంపూర్‌లో డ్రైయినేజీ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ జయరాములు, ఎంపీఓ నజీర్, సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

మండలం ఏర్పాటు చేయాలి



కోయిల్‌కొండ: ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గార్లపహాడ్‌ను మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం రిలేదీక్షలు కొనసాగించారు. రాజునాయక్ తండా సర్పంచ్ రాజునాయక్, శ్రీహరిగౌడ్, దమయాపల్లి వెంకటేష్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో 'రాత్రికేక'

జడ్చర్ల టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం అర్ధరాత్రి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో రాత్రికేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్, నాయకులు పాల్గొన్నారు.

సామగ్రి వితరణ

అడ్డాకుల: మూసాపేట మండలం వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రవిరాజాచారి మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడా పరికరాలు, దుస్తులను అందజేశారు. జానంపేట జెడ్పీ హైస్కూల్‌కు ఎస్.భానుచందర్‌రెడ్డి లైబ్రరీ ఏర్పాటు కోసం రూ.25వేలను అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురికి నగదు, జ్ఞాపికలను అందజేయగా దాతను ఉపాధ్యాయులు సత్కరించారు. తుంకినీపూర్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గౌతంగౌడ్ మైక్ సెట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు, హెచ్‌ఎంలు ఉన్నారు.

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు మంగళవారం ప్రముఖ సామాజిక వేత్త అబ్దుల్ జహంగీర్ బీరువాను వితరణ చేశారు. విద్యార్థులకు అల్పాహారం అందించడానికి సాయం చేశారు.



దేవరకద్రలో విద్యార్థులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో..



జిల్లాకేంద్రంలోని గ్రంథాలయంలో ..



శివశక్తినగర్‌లోని పాఠశాలలో..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సాక్షినెట్ వర్క్: జిల్లా కేంద్రంలోని కోర్టులో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి జెండాను ఎగురవేశారు. జిల్లా బార్ అసోసియేషన్ భవనంపై అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, డీఐజీ కార్యాలయం ఎదుట జోగులాంబ గద్వాల జోన్–7 డీఐజీ ఎల్.ఎస్ చౌహన్, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కె.నరసింహ జెండాను ఎగురవేశారు. అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, డీఎస్పీలు మహేష్, శ్రీనివాసులు, రమణారెడ్డి పాల్గొన్నారు. జిల్లా జైలులో సూపరిటెండెంట్ వెంకటేశం జెండాను ఎగుర వేశారు. అదేవిధంగా తమ తమ కార్యాలయాల్లో డీఎస్పీ మహేష్, డీఎంహెచ్ఓ కృష్ణ, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరిటెండెంట్ రామకిషన్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాలమూరు యూనివర్సిటీలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భారీ జాతీయ జెండాను, వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్‌తో కలిసి ఆవిష్కంచారు. ఫుట్‌బాల్ కోర్టు, బ్యాడ్మింటన్ కోర్టులను ప్రారంభించారు. రిజిస్ట్రార్ గిరిజ, ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రం గ్రంథాలయంలో జాతీయ జెండాను సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ ఆవిష్కరించారు. ముడా డైరెక్టర్ ఆంజనేయులు, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్, లైబ్రేరియన్ శ్యాంసుదర్ తదతరులు పాల్గొన్నారు.

⇨ మహబూబ్‌నగర్ మున్సిపల్, 'ముడా' కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్, కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్ తదితరులు జాతీయ జెండాకు వందనం చేశారు. పబ్లిక్ హెల్త్ ఈఈ విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఏఎంసీ వెంకటేశ్వరరావు, ఎంఈ యు.బస్వరాజ్, టీపీఓ లక్ష్మీపతి, ఆర్ఓ ఎస్.నర్సింహులుతో పాటు మున్సిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే బోయపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పిల్లలమర్రి రోడ్డులోని శ్రీవాసవి రాజాప్రతాప్ బీఈడీ కళాశాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కాగా, ఉత్తమ సేవలు అందించినందుకు గాను మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎనిమిది మందికి అవార్డులు దక్కాయి.

⇨ పాత పాలమూర్‌లో తెలంగాణ భవన నిర్మాణ పాలమూర్ పట్టణ గ్రానైట్ టైల్స్ పాలిష్ స్టోర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలకు బీఆర్ఎస్ నాయకుడు టి. రమేష్‌బాబు, అధ్యక్షుడు హనుమంతు, ఈశ్వరయ్య, ఆంజనేయులు, తులసిదాస్ హాజరయ్యారు. జడ్చర్లలో వేర్వేరు చోట్లు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.

అదేవిధంగా జిల్లాలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.



మహబూబ్‌నగర్‌లో గౌరవ వందనం అందుకుంటున్న డీఐజీ ఎల్.ఎస్ చౌహన్



నవాబుపేటలో 78 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ



జెండా ఎగుర వేస్తున్న ఎస్పీ నరసింహ



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి



జడ్చర్లల్లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్‌లో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



జిల్లా కేంద్రంలో టీఎన్‌జీఓ భవన్ వద్ద ..



వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..



జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద..



మిడ్జిల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద



భూత్పూర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో..



బోయపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..



గండేడ్ లో..



హన్వాడలో..



పిల్లలమర్రి రోడ్డులోని శ్రీవాసవి రాజాప్రతాప్ బీఈడీ కళాశాలలో..



పాత పాలమూర్‌లో ..



అడ్డాకులలో..





మహబూబ్‌నగర్‌లో జాతీయ పతాకాలతో చిన్నారులు..

4 మాంసం దుకాణాలకు నోటీసులు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా మాంసం విక్రయాలు చేపట్టవద్దని మున్సిపల్ అధికారులు హెచ్చరించినా పట్టణంలో కొన్ని దుకాణాలు తెరిచారు. ఈ విషయమై స్థానికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా షాషాబ్‌గుట్టచౌరస్తా, మసీదు ప్రాంతంలోని మూడు షాపులతో పాటు దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాంప్లెక్స్‌కు ఆనుకుని ఉన్న మరో షాపు వద్ద 20 కిలోల మాంసం, కాళ్లపై ఫినాయిల్ చల్లి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్డులోని డంపింగ్‌కు తరలించారు. ఈ మేరకు నలుగురు మాంసం దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేశారు.

పట్టణ అధ్యక్షుడిగా రవినాయక్

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ (ఎస్టీసెల్) పట్టణ అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల్‌కుచ్చతండాకు చెందిన పి.రవి నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రవి నాయక్‌కు టీపీసీసీ ఆదివాసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్‌లు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

జడ్చర్ల: కావేరమ్మపేటకు చెందిన నెట్టి లక్ష్మయ్య (65) సోమవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. లక్ష్మయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని అన్నారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. ఆయన భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కోయిల్‌కొండ: రాంపూర్‌లో అధికారులు సమస్యలను పట్టించుకోవడంలేదని మంగళవారం గ్రామానికి వచ్చిన ఎంపీపీ శశికళతో యువకులు మొరపెట్టుకున్నారు. ప్రాథమికోన్నతపాఠశాలలో వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో ఆమె స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ రాములు, ఎంపీటీసీ రవికిరణ్, కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

మండల తహసీల్దార్‌కు సన్మానం

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండల కేంద్రంలో నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్లయ్యను మంగళవారం సర్పంచ్ స్వప్న, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ నర్సిములు, నాయకులు కిషన్‌రావు, శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, రెవన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో -మోటార్ సైకిల్ ఢీ ఇద్దరికి గాయాలు

మిడ్జిల్: మండల కేంద్రంలోని జడ్చర్ల- కల్వకుర్తి ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం ఆటో -మోటార్ సైకిల్ ఢీకొన్న ఘటనలో ఒరిస్సాకు చెందిన మిథున్‌మాలిక్, దీపక్ మాలిక్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని 108లో జడ్చర్ల ఆస్పత్రికి ఆ తరువాత హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు. బాధితులు ఊర్కొండ సమీపంలోని కాటన్ మిల్లులో పనిచేసేవారని, మోటార్ సైకిల్‌పై మహబూబ్‌నగర్ వెళ్తుండగా జడ్చర్ల -నుంచి కల్వకుర్తి వైపు వెళ్లే ఆటో మండలకేంద్రంలో సడన్‌గా తిప్పడంతో ప్రమాదం బారిన పడ్డారని, ఘటనపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా పవమాన హోమం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం పరిమళగిరిలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అధిక శ్రావణమాసం సందర్భంగా 33 పవమాన హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వేద పండితులు పాల్గొన్నారు. పరశురామ అర్చక పురోహిత సంఘం, వేదవ్యాస భజన మండలి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లూరు భీమాచార్యులు, వేదపండితులు రంగనాథాచార్యులు, ప్రశాంతాచార్యులు, యోగేశాచార్యులు, రాఘవేంద్రచారి, సంతోష్, ప్రదీప్, శ్రీనివాసాచారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీపై విద్యుత్ లైట్లు

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని ఆర్వోబీపై ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లను మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా త్వరలో రూ. 35 కోట్లతో నిర్మించే వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన పనులు చేపడతామని మంత్రి హరీష్‌రావు రానున్నట్లు వివరించారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, మార్కెట్ చైర్ పర్సన్ విజయ, వైస్ ఎంపీపీ సుజాత, వైస్ చైర్మన్ దశరథ, నాయకులు పాల్గొన్నారు.